క్లుప్తంగా

ఆర్మీ జవాన్‌కు సన్మానం

చొప్పదండి: లయన్స్ క్లబ్ చొప్పదండి ఆధ్వర్యంలో గురువారం ఉద్యోగ విరమణ పొందిన ఆర్మీ జవాన్ మరిమడ్ల మల్లేశంను సన్మానించారు. మల్లేశం ఆర్మీలో చేసిన సేవలను లయన్స్ క్లబ్ చొప్పదండి అధ్యక్షుడు నలుమాచు సుధాకర్ కొనియాడారు. కార్యక్రమంలో కార్యదర్శి గొల్లపల్లి నరేష్, సభ్యులు ఆనందం, పెద్ది లక్ష్మీకాంతం, శ్రీనివాస్, జితేందర్, రాజేష్‌పవార్, ఆంజనేయులు, రాజిరెడ్డి పలువురు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

వీణవంక: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, పాడి కౌశిక్‌రెడ్డి కల్యాణలక్ష్మి చెక్కులను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఆడబిడ్డల పెళ్లికి ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని, రాబోయే రోజుల్లో బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుకతిరుపతిరెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మాడ సాదవరెడ్డి, గంగాడి తిరుపతిరెడ్డి, సర్పంచ్ నీల కుమారస్వామి, ఇప్పలపల్లి మధుసుదన్‌రెడ్డి, గెల్లు రమేశ్, బొబ్బల సమ్మిరెడ్డి తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌టీపీలో పలువురి చేరిక


పార్టీ కండువాలు కప్పుతున్న కుమార్

చొప్పదండి: చొప్పదండి పట్టణంలో గురువారం వైఎస్సార్‌టీపీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి అక్కెనపల్లి కుమార్ ఆధ్వర్యంలో మూడు, నాలుగు వార్డులకు చెందిన పలువురు యువకులు, మహిళలు వైఎస్సార్‌టీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. బీఆర్‌ఎస్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు వైఎస్సార్‌టీపీ వైపు చూస్తున్నారని కుమార్ అన్నారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు రొడ్డవేని తిరుపతి, చిల్ల మారుతి, గణేశ్ పలువురు పాల్గొన్నారు.

బేతిగల్‌లో చలివేంద్రం ప్రారంభం

వీణవంక: మండలంలోని బేతిగల్ బస్టాండ్ ఆవరణలో అర్చకులు కేసరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ మోరె సారయ్య, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కుల రవీందర్‌రావు, రాజేశ్వర్‌రావు, ఉపసర్పంచ్ చొప్పరి తిరుపతి ప్రారంభించారు. వేసవిలో వడదెబ్బకు గురికాకుండా గ్రామస్తులు తగిన చర్యలు తీసుకోవాలని, చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వీరంనేని సంపత్‌రావు తదితరులు ఉన్నారు.

ఖాసీంపేటలో ఆధార్ అప్‌డేట్ సేవలు


సేవలు ప్రారంభిస్తున్న నిర్వాహకులు

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామంలో మీ సేవా నిర్వాహకులు తెల్ల రవీందర్ ఆధ్వర్యంలో ఆధార్ అప్‌డేట్ సేవలు(క్యాంప్) గురువారం నుంచి ప్రారంభమైంది. పదేళ్లు దాటినవారు ఆధార్ అప్‌డేట్ చేసుకోని అవకాశం సద్వినియోగం చేసుకోవాలని, కేంద్ర, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఇతర వాటికి ఇబ్బంది ఉండదన్నారు. ఒరిజినల్ ఓటర్ ఐడీ కార్డు, బ్యాంకు పాసుపుస్తకం, డ్రైవింగ్ లైసెన్స్, ఉపాధిహామీ జాబ్‌కార్డు, పాన్‌కార్డు, పాస్‌పోర్టు ఏదైనా తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్, బీజేపీ మండల అధ్యక్షులు గంప వెంకన్న, నగునూరి శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

గంగాధర: గుండెపోటుతో మృతిచెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త కుటుంబాన్ని గురువారం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించి రూ.ఐదువేల ఆర్థికసాయం అందించారు. మండలంలోని కురిక్యాల గ్రామానికి చెందిన ద్యావ అంజయ్య గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందాడు. కొత్త జయపాల్‌రెడ్డి మిత్రమండలి సభ్యుడు అంజయ్య కుటుంబానికి పదివేలు అందించారు.

కష్టాలు తీరేదెన్నడో..?

- మరమ్మతుల పేరిట రైల్వే గేట్ మూసివేత
- పంటపొలాలకు వెళ్లలేని దుస్థితి
- ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు
- పనులు పూర్తి చేయాలని వినతి


రైల్వే గేట్ తెరవాలని ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామ పరిధిలో ఉన్న ఎల్‌సీ నంబర్25/ఈ రైల్వే గేట్‌ను మరమ్మతుల కోసం మార్చి 12న అధికారులు మూసివేశారు. నెల రోజులు గడుస్తున్నా నేటికి గేట్ తెరుచుకోకపోవడంతో గ్రామస్తులు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామం నుంచి ఈ రైల్వే గేట్ ద్వారా వెదిర గ్రామానికి నిత్యం రైతులు వివిధ పనుల కోసం వెళ్లేవారు. ఇప్పుడు ఆపరిస్థితి లేదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

పనులు చేపట్టడంలేదు

మరమ్మతుల కోసం మూసివేస్తున్నామని అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గేట్ మూసివేసినా మరమ్మతు పనులు మాత్రం నేటికి చేపట్టడంలేదని, నిత్యం పంట పొలాల వద్దకు పశువులను తీసుకెళ్లలేక పోతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లడం నిత్యం ఇబ్బందిగా మారిందని గ్రామ రైతులు తెలిపారు.

పలుమార్లు విన్నవించినా..

రైల్వే గేట్‌ను తిరిగి తెరవాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకున్న నాథుడు కరువయ్యాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణిలో, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు వినతిపత్రాలు అందజేశామని, జరిగిందని గ్రామానికి చెందిన రైతు కొమురయ్య తెలిపారు.


మూసి ఉన్న రైల్వే గేట్

పనులు పూర్తి చేయాలి

రైల్వే అధికారులు గేట్ వద్ద చేయాల్సిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి తిరిగి గేట్‌ను తెరవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. గేట్ తెరవకపోవడంతో పరిస్థితి దయనీయంగా మారిందని జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికైనా పరిస్థితి అర్థం చేసుకొని పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

ఇబ్బందిగా ఉంది



రైల్వే గేట్ పనులు చేస్తామని నెలరోజుల కిందట మూసివేశారు. దీంతో మా పొలాల వద్దకు వెళ్లలేని పరిస్థితి వచ్చింది. పనులు చేస్తలేరు..గేట్ తెరుస్తలేరు.. నిత్యం ఇబ్బంది కలుగుతోంది. అధికారులు ఇప్పటికైనా మరమ్మతు పనులు పూర్తి చేసి గేట్ తెరవాలని కోరుతున్నాం.

–మిరుపల్ల కనకయ్య, రైతు, దేశరాజ్‌పల్లి

అధికారులు స్పందించాలి



నెలరోజులుగా రైల్వేగేట్ మూసి ఉండడంతో గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు మాత్రం మరమ్మతులు చేయకుండా అలాగే ఉంచారు. ఇప్పటికైనా రైల్వేశాఖ అధికారులు స్పందించి గేట్ తెరవాలి. పనులు పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలి.

– వంచ మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ, దేశ్‌రాజ్‌పల్లి

జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్



జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌గా బి.శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 14న కె. సమ్మయ్య దీర్ఘకాలిక సెలవుపై వెళ్లగా 16న హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎస్. సమ్మయ్య జమ్మికుంట మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ (ఎఫ్‌ఏసీ)గా బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న బి. శ్రీనివాస్‌ను జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌గా ఉత్తర్వులు జారీ చేయగా గురువారం విధుల్లో చేరారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. పట్టణ ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించి, పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ అధికారులు, సిబ్బంది కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

● 11న మండల సభ

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 11న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నామని ఎంపీడీవో విజయలక్ష్మి గురువారం ప్రకటనలో తెలిపారు. ఉదయం పదకొండు గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

● 17 లోపు ఫీజు చెల్లించాలి

హుజూరాబాద్‌రూరల్: ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు నాలుగు, ఆరో సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి ఎగ్జామ్ ఫీజు ఈ నెల 17వ తేదీలోపు చెల్లించాలని ఎస్‌యూ పరీక్షల నియంత్రణాధికారి ఆదేశాలు జారీ చేశారని వీఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వీవీఎస్ హనుమకుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. రూ.300 అపరాధ రుసుముతో ఏప్రిల్ 19వ తేదీలోపు ఫీజు చెల్లించవచ్చునని పేర్కొన్నారు.

భూ నిర్వాసితుల ఆందోళన


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

గంగాధర: మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళన చేశారు. మండలంలోని రంగరావుపల్లి గ్రామ రైతులు భూములు, ఇళ్లు కోల్పోతున్నారు. రైతులు భూములు ఇవ్వడానికి ఒప్పుకొని సంతకాలు చేస్తే పరిహారం ఇవ్వడానికి జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు భూముల ధరలు పెరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే పరిహారం విడుదల చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

నాటుకోళ్ల పెంపకంతో లాభాలు


కోడిపిల్లలను పంపిణీ చేస్తున్న అధికారులు

గన్నేరువరం: నాటుకోళ్ల పెంపకంతో రైతులు ఆశించిన లాభాలు పొందవచ్చని కేవీకే ఫిషరీ సైంటిస్ట్‌లు ప్రభాకర్, ప్రశాంతి తెలిపారు. గురువారం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద గ్రామ ప్రియ అనే రకం నెలరోజుల నాటుకోడి పిల్లలను కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట ద్వారా ఖాసీంపేట, గన్నేరువరం, గునుకులకొండాపూర్, మాదాపూర్‌లోని క్లస్టర్ వేదికల్లో రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. కోళ్ల పెంపకంపై రైతులు, యువకులకు ఆసక్తి పెరిగిందన్నారు. వ్యవసాయతోపాటు అదనంగా ఉపాధి పొందవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి కిరణ్మయి, సహకార సంఘం డైరెక్టర్ గంప వెంకన్న, మానసాదేవి ఆలయ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, ఉపసర్పంచ్ బద్దం సంపత్‌రెడ్డి, ఏఈవో సౌమ్య, కీర్తి పాల్గొన్నారు.

గన్నేరువరంలో కాంగ్రెస్ బహిరంగ సభ


సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

గన్నేరువరం: మండల కేంద్రంలో 12న నిర్వహించే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. గురువారం గన్నేరువరంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సభకు ములుగు ఎమ్మెల్యే సీతక్క, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు గుండ్లపల్లి స్టేజీ నుంచి బైక్ ర్యాలీ ద్వారా సభకు చేరుకుంటారని, బీజేవైఎం నాయకులు, చొక్కారావుపల్లె ఉప సర్పంచ్ అల్లూరి శ్రీనాథ్‌రెడ్డితో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరనున్నారని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు చిట్కూరి అనంతరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముల్కల మల్లేశం, ఉప సర్పంచ్ అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్మానం

కరీంనగర్‌స్పోర్ట్స్: రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన నందెల్లి మహిపాల్‌ను గురువారం జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బీసీ గురుకులాల్లో చదివే విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి స్పోర్ట్స్ రంగాల్లో అవకాశం కల్పించాలని మహిపాల్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు రాచమల్ల రాజు, శ్రీధర్, తిరుపతి, బోయిని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు


పట్టువస్త్రాలు తీసుకువస్తున్న భక్తులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కొత్తపల్లిలోని శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు ఆలయ అర్చకులు శేషం వరప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బొద్దుల రవీందర్, గురుస్వాములు ఓల్లాల రమేశ్ ఉత్సవాల సందర్భంగా శ్రీ భక్తాంజనేయస్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయంలో వేద పండితులు శ్రీగణపతి, శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి పంచామృత అభిషేకం, నాగవల్లి దళం(తమలపాకుల)ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ మాలధారులు పోరాండ్ల శ్రీనివాస్, కొడకండ్ల ప్రశాంత్‌రెడ్డి, దిడ్డి సురేష్,మురారి గణేష్, గోపి, నాగరాజు, పూసల సతీష్, విజిగిరి రమేశ్ స్వామివారికి పూజలు చేశారు. అనంతరం హారతి,తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మాలధారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన


మస్టర్ పరిశీలిస్తున్న ఎంపీడీవో స్వాతి

గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్ గ్రామంలో ఈజీఎస్ పనులను గురువారం ఎంపీడీవో స్వాతి పరిశీలించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం ఆరుగంటల నుంచి మధ్యాహ్నంలోపు పనులు పూర్తి చేయాలని తెలిపారు. వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్ హన్మండ్ల యాదగిరి సూచించారు.

వెలిచాలలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం


శిబిరాన్ని ప్రారంభిస్తున్న వీర్ల సరోజన

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం సర్పంచ్ వీర్ల సరోజన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా కార్యక్రమంలో ఎంపీపీ కలిగేటి కవిత, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు శుక్రుద్దీన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, జిల్లా రైతుబంధు కమిటీ సభ్యుడు సంజీవరావు, ఉపసర్పంచ్ వెంకటేష్, నాయకులు రవీందర్‌రావు, శ్రీకృష్ణ, ప్రభాకర్ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనంతరెడ్డి


నియామక పత్రాలు అందజేస్తున్న కవ్వంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం: కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని చొక్కారావుపల్లె గ్రామానికి చెందిన చిట్కూరి అనంతరెడ్డి నియామకమయ్యారు. ఈమేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం మండలకేంద్రంలో నియామక పత్రం అందజేశారు. జిల్లా స్థాయిలో పార్టీ పటిష్టతకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మండల అధ్యక్షుడిగా..

కాంగ్రెస్ పార్టీ గన్నేరువరం మండల అధ్యక్షుడిగా చొక్కారావుపల్లె గ్రామానికి చెందిన ముస్కు ఉపేందర్‌రెడ్డి నియామకమయ్యారు. ఈమేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం నియామకపత్రం అందజేశారు. నియామకానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు ఉపేందర్‌రెడ్డి తెలిపారు. నాయకులు, కార్యకర్తల సహకారంతో పార్టీ పటిష్టతకు తనవంతు కృషి చేస్తానన్నారు.

జమ్మికుంట టౌన్ సీఐ రామచందర్‌రావు బదిలీ


రామచందర్‌రావు


రమేశ్

జమ్మికుంట: జమ్మికుంట టౌన్ సీఐ రామచందర్‌రావు జగిత్యాల జిల్లా టౌన్ సీఐగా బదిలీపై వెళ్లారు. బార్పటి రమేష్ ఆసిఫాబాద్ కొమురం భీం ఎస్‌బీ-2 నుంచి జమ్మికుంటకు బదిలీపై వస్తున్నట్లు మల్టీ జోన్ -1 బదిలీల్లో భాగంగా ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సీఐ రామచందర్‌రావు 23 నెలల పాటు జమ్మికుంట పట్టణంలో విధులు నిర్వహించారు. బదిలీపై వస్తున్న బార్పటి రమేశ్ గతంలో హుజూరాబాద్ నియోజవర్గం పరిధి ప్రస్తుత హనుమకొండ జిల్లా కమాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహించారు. ఖమ్మం జిల్లా పరిధిలో ఎస్‌ఐ, సీఐగా పని చేశారు.

బీమా చెక్కుల అందజేత

సైదాపూర్: మండలంలోని పురుషుల పొదుపు సమితిలో సభ్యులుగా కొనసాగుతూ, ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు మంజూరైన బీమా చెక్కులను సమితి అధ్యక్షుడు పోగు రమేష్ గురువారం పంపిణీ చేశారు. గొడిశాలకు చెందిన వల్లెపు కొమురయ్య, మొట్లపల్లి సారయ్య కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో సమితి పర్యవేక్షకులు అమరేందర్, సభ్యులు తిరుపతి, చంద్రమౌళి, సత్యనారాయణ, వీరయ్య, సదానందం, గణకులు అనగోని వీరన్న ఉన్నారు.

లక్ష మందికి కంటి పరీక్షలు పూర్తి

కరీంనగర్ సిటీ: రెండో విడత కంటి వెలుగులో భాగంగా నగరంలో లక్ష మందికి కంటి పరీక్షలు చేసినట్లు మేయర్ సునీల్‌రావు తెలిపారు. మంగళవారం 50వ డివిజన్ గణేశ్‌నగర్‌లో కార్పొరేటర్ అంజయ్యతో కలిసి కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. డివిజన్ల వారీగా శిబిరాల్లో ఉచితంగా పరీక్షలు చేయించుకొని కంటి సమస్యలను దూరం చేసుకోవాలన్నారు. నగరంలో షెడ్యూల్ ప్రకారం కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతున్నాయని తెలిపారు. 100 రోజుల కంటివెలుగు పనిదినాల్లో 50 పని దినాల్లోనే దాదాపు లక్ష మందికి కంటి పరీక్షలు చేసి 40 వేల మందికి కళ్లద్దాలు అందించామని అన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, వైద్యశాఖ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో వసతి, సౌకర్యాలు తనిఖీ

50వ డివిజన్ గణేశ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలను మేయర్ సునీల్‌రావు సందర్శించి వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు బోధించే పాఠాలను విద్యార్థులు సక్రమంగా విని మంచి విద్యను అభ్యసించాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ రంగాల్లో మంచి కొలువులు పొంది భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. మేయర్ వెంట కార్పొరేటర్ అంజయ్య, టీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్, కోల సంపతి పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో గురువారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండా ఎగురవేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని, బూత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీకి కార్యకర్తల బలం కొండత ఉందని పలువురు పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రధాని మోదీ ప్రభుత్వం పాలన సాగుతుందన్నారు. – సాక్షి నెట్‌వర్క్


హుజూరాబాద్ పట్టణం గాంధీచౌక్‌లో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు


మానకొండూర్‌లోని ఎనిమిదో వార్డులో పార్టీ జెండా ఎగురవేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు


శంకరపట్నం: కేశవపట్నంలో జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు అనిల్, నాయకుడు